TELUGU DIGITAL NEWS PAPER

# నమస్తే వార్త

epaper.nvmediagroup.in www.nvmediagroup.in

మా కలం - మీ ఆయుధం

విలేఖరులు కావలెను

నమస్తే వార్త — మా కలం - మీ ఆయుధం

ఎన్.వి మీడియా గ్రూప్ లో పనిచేయుటకు అనుభవమున్న విలేఖరులు కావలెను.

ఆంధ్రప్రదేశ్ సెల్: 9393114848 www.nvmediagroup.in

తెలంగాణ సెల్: 9392525515 nvtvdesk@gmail.com

ప్రచురణ: తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 05 | సంచిక : 148 | ఆదివారం 29 - 06 - 2025 | పేజిలు : 4 | వెల : 5/-

EDITION CENTERS: HYDERABAD, RANGAREDDY, MEDCHAL, SANGAREDDY, MAHABOOBNAGAR, GADWAL, WANAPARTHY, NAGARKURNOOL, NALGONDA, KHAMMAM, SURYAPET, MULUGU, WARANGAL, VIJAYAWADA, VISAKHAPATNAM, PRAKASHAM, AMBEDKAR KONASEEMA

### గ్యాంగ్ రేప్ ఘటనపై వైద్య నివేదికలో


## షాకింగ్ నిజాలు!

- బాధితురాలి శరీరంపై తీవ్ర గాయాలు ఉన్నట్టు వైద్య నివేదిక
- సెక్యూరిటీ గార్డుతో మొత్తం నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు



నమస్తే వార్త, డెస్క్ : పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో న్యాయ విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. పెళ్లి ప్రతిపాదనను తిరస్కరించిందనే కక్షతోనే ప్రధాన నిందితుడు, అధికార టీఎంసీ విద్యార్థి విభాగం నేత ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటికే ప్రధాన నిందితుడితో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. బాధిత విద్యార్థినికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఒళ్లు గగుర్పొడిచే వాస్తవాలు వెలుగుచూశాయి. ఆమెపై సామూహిక అత్యాచారం జరిగినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

2 లో..



### ప్రధాని మోదీకి ధర్మ చక్రవర్తి

## బిరుదు ప్రదానం

నమస్తే వార్త, న్యూఢిల్లీ : జైన సన్యాసి ఆచార్య శ్రీ 108 విద్యానంద జీ మహారాజ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి "ధర్మ చక్రవర్తి" బిరుదు ప్రదానం చేశారు. ఈ గౌరవాన్ని ప్రధానమంత్రి మోదీ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "నేను దీనికి తగినవాడిని కాదని

2 లో..



## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి

- ఘటనలో 16 మంది పాక్ సైనికులు దుర్మరణం

నమస్తే వార్త, ఇంటర్నెట్ డెస్క్: పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో మరోసారి నెత్తురు చిందింది. ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలో సైనిక కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని పాకిస్థానీ తాలిబన్లు జరిపిన ఆత్మాహుతి దాడిలో 16 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పౌరులతో సహా మరో 24 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. శనివారం జరిగిన ఈ

2 లో..

# తల్లిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కొడుకు





**నవ మాసాలు మోసి కనిపెంచిన తల్లిపట్ల ఓ కొడుకు క్రూరంగా ప్రవర్తించాడు. ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆమె మంటలకు తాళలేక పరుగులు పెడుతుంటే అక్కడి నుంచి పారిపోయాడు.**

- ఛీ.. వీడసలు మనిషేనా?
- ఆస్తి కోసం కన్నతల్లిపై పెట్రోల్ పోసి నిప్పు..
- కుంటపల్లిలో కొడుకు ఘాతుకం
- వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలింపు..
- ప్రస్తుతం తల్లి పరిస్థితి విషమం

నమస్తే వార్త, ప్రధాన ప్రతినిధి : మానవత్వ విలువలు మంటగలుస్తున్నాయి. నవమాసాలు మోసిన తల్లిదండ్రులను కడుపున పుట్టినవాళ్లే కడ తేర్చుతున్నారు. నవమాసాలు మోసి పెంచి పెద్దచేసి వారికి ఒక జీవితాన్ని ఇస్తే వారే తల్లిదండ్రుల పాలిట యములవుతున్నారు. జీడిమెట్లలో తల్లిని చంపిన బిడ్డ విషయం మరవకముందే వరంగల్ జిల్లా సంగెం మండలం కుంటపల్లి గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. కుమారుడే కన్నతల్లిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా సంగెం మండలం కుంటపల్లి గ్రామానికి చెందిన వినోద (50) కొడుకు సతీష్‌తో ఆస్తి గొడవలు ఉన్నాయి.గ్రామానికి చెందిన ముత్తినేని సతీష్ తన తల్లి వినోద తో ఆస్తి తగాదాల విషయంలో కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున డబ్బుల విషయంలో గొడవపడ్డాడు. కోపంతో రగిలిపోయిన సతీష్ తల్లి వినోదపై పెట్రోల్ పోసి నిప్పంటించి పరారయ్యాడు. అనంతరం తల్లి అరుపులు విని గోడదూకి పారిపోయాడు. మంటలకు తలలేక ఆమె అరవడంతో గమనించిన స్థానికులు, బంధువులు వినోదను హుటాహుటిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు వినోద 85శాతం కాలిందని తెలిపారు. ప్రస్తుతం వినోద పరిస్థితి విషమంగానే ఉందని తెలిపారు. మెజిస్ట్రేట్‌కు తన కన్న కొడుకే పెట్రోల్ పోసి నిప్పంటిచినట్లు వాంగ్మూలం ఇచ్చింది తల్లి వినోద. స్థానిక ఎస్సై నరేశ్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.



### ఎన్ని దాడులు చేసినా పాకిస్థాన్

## బుద్ధి మారదు

- మళ్లీ టెర్రరిస్ట్‌ల లాంఛ్ ప్యాడ్స్‌ను నిర్మిస్తున్న దాయాది దేశం

నమస్తే వార్త, న్యూఢిల్లీ : ఎన్ని దాడులు చేసినా, ఎంత నష్టం వాటిల్లినా పాకిస్థాన్ తన బుద్ధిని మాత్రం మార్చుకోవడం లేదు. భారత్‌పై విషం కక్కడాన్ని మానుకోదు. ఉగ్రవాదం విషయంలో భారత్ చేతిలో చావుదెబ్బ తిన్నప్పటికీ పాక్ తన తీరును మార్చుకోవడం లేదు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో వెనకడుగు వేయడం లేదు. ఆపరేషన్ సిందూర్ లో దెబ్బతిన్న టెర్రరిస్ట్ లాంఛ్ ప్యాడ్స్‌ను పాకిస్థాన్ మళ్లీ

2 లో..

### ఆర్థిక సంస్కరణల పితామహుడికి

## సీఎం రేవంత్ నివాళి



- దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిది : సీఎం

నమస్తే వార్త, హైదరాబాద్ : మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణలతో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు.

భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24



## కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారు

- కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

నమస్తే వార్త, హైదరాబాద్ : పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం

2 లో..

## పీజేఆర్ ఫ్లైఓవర్‌ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

- పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారు
- భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదు
- అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాం




నమస్తే వార్త, హైదరాబాద్ : 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. ఇవాళ(శనివారం) పీజేఆర్ ఫ్లైఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల ఫ్లైఓవర్‌ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించింది. రూ. 182. 72 కోట్ల వ్యయంతో నుంచి కొండాపూర్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టింది. పీజేఆర్ ఫ్లైఓవర్‌తో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. పీజేఆర్ ఫ్లైఓవర్‌ని ప్రారంభించిన

2 లో..

# గ్యాంగ్ రేప్ ఘటనపై వైద్య నివేదికలో షాకింగ్ నిజాలు!

నిందితులు అత్యంత పాశవికంగా ప్రవర్తించినట్లు రిపోర్టులో తేలింది. "బాధితురాలి మెడ, ఛాతీ భాగాలపై పదునైన పంటి గాట్లు ఉన్నాయి. గోళ్లతో రక్కిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆమె వ్యక్తిగత అవయవాలను కూడా తీవ్రంగా గాయపరిచారు" అని ఓ సీనియర్ పోలీసు అధికారి మీడియాకు వివరించారు. ఈ నెల 25న కస్బా ప్రాంతంలోని సౌత్ కోల్‌కతా లా కళాశాలలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది.

**– సెక్యూరిటీ గదిలో బంధించి**

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న బాధితురాలిని నిందితులు సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి లాక్కెళ్లి బంధించారు. అనంతరం ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. వారి బారి నుంచి తప్పించుకోవడానికి బాధితురాలు ప్రయత్నించగా, హాకీ స్టిక్‌తో ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ దారుణాన్ని బయటకు చెబితే, ఆమె తల్లిదండ్రులపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపుతామని ప్రధాన నిందితుడు బెదిరించినట్లు బాధితురాలు తన వాంగ్మూలంలో పేర్కొంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మోనోజిత్ మిశ్రా (31) అదే కళాశాల పూర్వ విద్యార్థి. ప్రస్తుతం న్యాయవాదిగా పనిచేస్తూ, అదే కాలేజీలో ఒప్పంద అధ్యాపకుడిగా కూడా కొనసాగుతున్నాడు. అతనికి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. టీఎంసీ విద్యార్థి విభాగానికి దక్షిణ కోల్‌కతా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. దీంతో ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కేసులో మిశ్రాతో పాటు ఇద్దరు సీనియర్ విద్యార్థులను, వారికి సహకరించిన కాలేజీ సెక్యూరిటీ గార్డును కూడా పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది.

# ప్రధాని మోదీకి ధర్మ చక్రవర్తి బిరుదు ప్రదానం

నేను భావిస్తున్నాను. కానీ సాధువుల నుండి మనం ఏది స్వీకరించినా దానిని ప్రసాదంగా స్వీకరిస్తాం అనేది మన సంస్కృతి. కాబట్టి, నేను ఈ ప్రసాదాన్ని వినయంగా స్వీకరించి మా భారతికి అంకితం చేస్తున్నాను." అని అన్నారు. ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ కు ఏడాది పొడవునా నిర్వహించే జాతీయ నివాళికి ఈ శతాబ్ది ఉత్సవాలు నాంది పలుకుతాయి. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఢిల్లీలోని భగవాన్ మహావీర్ అహింసా భారతి ట్రస్ట్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు గౌరవనీయ జైన నాయకుడి ఆధ్యాత్మిక, పండిత వారసత్వాన్ని స్మరించుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఆచార్య విద్యానంద్ జీ జూన్ 28, 1987న 'ఆచార్య' బిరుదును పొందారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. "ఇది కేవలం గౌరవం కాదు, జైన సంస్కృతిని సంయమనం, కరుణతో అనుసంధానించే పవిత్ర ధార" అని మోదీ అన్నారు. ఈ వేడుకలను క్రమశిక్షణ, సన్యాసి జీవితాన్ని గుర్తుచేసే వేడుకలుగా అభివర్ణిస్తూ, ప్రధానమంత్రి ఆచార్యకు తన నివాళులర్పించారు. శత జయంతి నివాళిలో భాగంగా ప్రధానమంత్రి మోదీ, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ గౌరవార్థం స్మారక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అంతకుముందు రోజు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి షెకావత్ "ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ జీవితం, వారసత్వం" అనే ప్రదర్శనను సందర్శించారు.

# పాకిస్థాన్ లో ఆత్మాహుతి దాడి

మొదటి పేజీ తరువాయి

సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. స్థానిక ప్రభుత్వ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఒక ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని వేగంగా నడుపుకుంటూ వచ్చి సైనిక కాన్వాయ్‌ను ఢీకొట్టాడు. దీంతో భారీ పేలుడు సంభవించి సైనికులు ప్రయాణిస్తున్న వాహనాలు ధ్వంసమయ్యాయి. పేలుడు తీవ్రతకు సమీపంలోని రెండు ఇళ్ల పైకప్పులు కూలిపోయాయని, ఫలితంగా ఆరుగురు చిన్నారులు గాయపడ్డారని జిల్లాలోని ఒక పోలీస్ అధికారి వెల్లడించారు. మొదట మృతుల సంఖ్య 13గా ఉన్నప్పటికీ, ఆ తర్వాత 16కి పెరిగినట్టు అధికారులు ధ్రువీకరించారు. ఈ ఆత్మాహుతి దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్టు పాకిస్థానీ తాలిబన్‌కు చెందిన హఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్ ప్రకటించుకుంది. ఒక ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని వేగంగా నడుపుకుంటూ వచ్చి సైనిక కాన్వాయ్‌ను ఢీకొట్టాడు. దీంతో భారీ పేలుడు సంభవించి సైనికులు ప్రయాణిస్తున్న వాహనాలు ధ్వంసమయ్యాయి. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు తిరిగి అధికారం చేపట్టినప్పటి నుంచి పాక్ సరిహద్దు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు గణనీయంగా పెరిగాయి. తమ భూభాగం నుంచి ఉగ్రవాదులు దాడులకు పాల్పడుతున్నారని పాకిస్థాన్ పదేపదే ఆఫ్ఘనిస్థాన్‌పై ఆరోపణలు చేస్తోంది. అయితే, ఈ ఆరోపణలను కాబూల్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఖండిస్తూ వస్తోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ గ్రూపులు జరిపిన దాడుల్లో సుమారు 290 మంది మరణించారని, వీరిలో అత్యధికులు భద్రతా సిబ్బందేనని ఏఎఫ్‌పీ వార్తా సంస్థ గణాంకాలు చెబుతున్నాయి.

# పాకిస్థాన్ బుద్ధి మారదు

తిరిగి నిర్మిస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ ప్రతికారం తీర్చుకుంది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలు, ట్రైనింగ్ క్యాంపులను బాంబులు, మిస్సైళ్లతో నాశనం చేసింది. భారత్ దాడి వల్ల పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలు, టెర్రరిస్ట్ లాంఛ్ ప్యాడ్స్ దారుణంగా దెబ్బతిన్నాయి. దాదాపుగా తుడిచిపెట్టుకుపోయాయి. ఇంత జరిగినా పాక్ బుద్ధి తెచ్చుకోలేదు. భారత్ దాడిలో దెబ్బతిన్న ఉగ్రస్థావరాలను పాక్ తిరిగి నిర్మిస్తోందని భారత్ నిఘా వర్గాలకు సమాచారం అందినట్టు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ దాడుల సమయంలో ధ్వంసమైన టెర్రరిస్ట్ లాంఛ్‌ప్యాడ్స్, శిక్షణా శిబిరాలను పాక్ పునర్నిర్మిస్తున్నట్టు కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టాయి. పాకిస్థాన్ సైన్యం, ఆ దేశ గూఢచార సంస్థ ఐఎస్ఐ కలిసి ఉగ్రవాద ట్రైనింగ్ క్యాంపులను, పీఓకేలో ఉగ్రవాదుల కోసం మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నట్టు సమాచారం.

# పీజేఆర్ ఫ్లైఓవర్‌ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. గతంలో హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని



మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 3

# కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారు

మొదటి పేజీ తరువాయి

చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. ఇవాళ(శనివారం) జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున



రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. 4 టీఎంసీల నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నెట్టెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నెట్టెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నెట్టెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గట్టెక్కించిన మహా మేధావి పీవీ : కేటీఆర్

నమస్తే వార్త, హైదరాబాద్ : సంస్కరణశీలి, బహుభాషా కోవిదుడు, కవి, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, నిత్య విద్యార్థి ఇలా భారతరత్న పీవీ నరసింహారావు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. భారత ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను తెచ్చి దేశాన్ని భారీ సంక్షోభం నుండి గట్టెక్కించిన మహా మేధావి పీవీ నరసింహారావు అని కొనియాడారు. తన సొంత భూమిని ప్రభుత్వానికి అప్పగించి దేశంలో కీలకమైన భూసంస్కరణలను ప్రారంభించిన మహనీయుడు పీవీ అని గుర్తు చేశారు. గురుకుల విద్యాలయాలకు అంకురార్పణ చేసి విద్యారంగానికి ఎనలేని సేవలు చేసిన పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించింది. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టింది. నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్ అని పేరు పెట్టడమే కాకుండా.. పీవీ ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. పీవీ నరసింహారావుకి భారతరత్న ఇవ్వాలని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తీర్మానం పంపింది. పీవీ తనయ సురభి వాణీదేవికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించింది. నవ భారత నిర్మాత పీవీ మన తెలంగాణ గడ్డపై పుట్టడం



మనందరికీ గర్వకారణం. నేడు పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళు లర్పిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.

# నిరుద్యోగులతో మాజీ మంత్రి హరీశ్‌రావు భేటీ

**– రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా బీఆర్ఎస్ పోరాటం ఆగదు**
**– విద్యార్థులకు, నిరుద్యోగులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది**

నమస్తే వార్త, హైదరాబాద్ : తెలంగాణ భవన్‌లో విద్యార్థులు, నిరుద్యోగులతో మాజీ మంత్రి హరీశ్‌రావు భేటీ అయ్యారు. భేటీ అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి, అశోక్ నగర్ నుంచి, వివిధ జిల్లాల నుంచి నిరుద్యోగ యువత తరలివచ్చి ఛలో సెక్రెటేరియట్ కార్యక్రమానికి మద్దతివ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేదాకా అసెంబ్లీ లోపల, బయట బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హరీశ్‌రావు చెప్పారు. రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించి 95 శాతం ఉద్యోగాలు స్థానికులకు వచ్చేలా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కృషి చేశారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షా 62 వేల ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. మేం ఉద్యోగాలు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గోబెల్స్ ప్రచారం చేస్తున్నదని అన్నారు. తాము గట్టిగా ప్రశ్నిస్తేనే రేవంత్ రెడ్డి అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని చెప్పారు. నాడు జాబ్ క్యాలెండర్ ప్రకటించిన ప్రభుత్వం వెంటనే సభలో చర్చ పెట్టకుండా వాయిదా వేసుకుని పారిపోయిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పిన విధంగా నోటిఫికేషన్‌లు ఇవ్వలేదని విమర్శించారు. ఎస్పీడీసీఎల్, ఫారెస్ట్, గ్రూప్స్, డీఎస్సీ, పోలీస్ ఇలా అన్ని శాఖల్లో పోస్టులు భర్తీ చేస్తామని జాబ్ క్యాలెండర్‌లో చెప్పారని ఆయన గుర్తుచేశారు. కానీ ఇంతవరకు ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదని, ఇది దగా క్యాలెండర్ అని మండిపడ్డారు. మెగా డీఎస్సీ దగా డీఎస్సీ అయ్యిందని హరీశ్‌రావు విమర్శించారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని, 20 నెలలు కావొస్తున్నా రేవంత్ సర్కారు జాబ్ నోటిఫికేషన్‌లు ఇవ్వలేదని అన్నారు. రేవంత్ సర్కారు తీరు ఏరు దాటేదాక ఓడ మల్లన్న, ఏరు దాటినంక బోడి మల్లన్న అన్న తీరుగా ఉందని ఎద్దేవా చేశారు. 20 నెలల్లో రేవంత్ ఇచ్చిన ఉద్యోగాలు 12 వేలు కూడా దాటలేదన్నారు. రేవంత్ రెడ్డి యువతను




దారుణంగా మోసం చేసిందని ఆరోపించారు. తాము పదేళ్లలో ఏడాదికి సగటున 16 వేల ఉద్యోగాల చొప్పున ఇచ్చామని, రేవంత్ సర్కారు రెండేళ్లుగా మా సగటులో సగం కూడా ఇవ్వలేదని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ నోటిఫికేషన్‌లు ఇవ్వ చేతగాక అబద్దాలు మాట్లాడుతున్నడని విమర్శించారు. ప్రియాంకా గాంధీ సరూర్ నగర్ స్టేడియంలో మీటింగ్ పెట్టి యూత్ డిక్లరేషన్ చేశారని, ఇందిరాగాంధీ మనవరాలుగా మాటిస్తున్నానని చెప్పారని, ఇప్పుడు ప్రియాంకా గాంధీ ఎక్కుడున్నారని ప్రశ్నించారు.

## రేషన్ షాప్ తనిఖీ చేసిన - ఆంజనేయ రెడ్డి



నమస్తే వార్త : ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణం లో శనివారం తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు వృద్ధులకు వికలాంగులకు ముందుగానే ఇంటింటికి వెళ్లి రేషన్ పంపిణీ రేషన్ పంపిణీ ప్రక్రియను మరియు రేషన్ దుకాణంలో ఉన్న స్టాక్ ను పరిశీలించారు. ప్రతి నెల ఒకటి నుంచి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ కార్యక్రమం దుకాణాల వద్ద జరుగుతుందని తాసిల్దార్ తెలియజేశారు.

## జులై 9 న శానిటేషన్ కార్మికుల సమ్మె

నమస్తే వార్త ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణం లో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులసమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్నామని గిద్దలూరు ఎంఈఓ కార్యాలయం నందు సమ్మె నోటీసును ఎంఈఓ(1) కాబడి వెంకటేశ్వర్లుకు అందజేశారు.



## విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఒంగోలు వారు, స్థానిక వ్యవసాయ అధికారీ తో కలిసి ఎరువులు షాపులు పై దాడులు నిర్వహించారు.

నమస్తే వార్త : ప్రకాశం జిల్లా కంభం పట్టణంలోని విజేత ట్రేడర్స్ మరియు రంగస్వామి ట్రేడర్స్ లో ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సరైన పత్రాలు చూపించనీ కారణంగా విలువ 1,54000 రూపాయలు,5.6 టన్నులు ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేశారు. అలాగే విజేత ట్రేడర్స్ నందు భౌతిక నిల్వలకు ఈపాస్ మిషన్ నిలువలకు వ్యత్యాసాలు ఉన్నందున 5,59 ,930 రూపాయల విలువగల 36 ఎరువులను సీజ్ చేసి 6 కేసు నమోదు చేయడం జరిగింది. ఇందులో విజిలెన్స్ రాఘవరావు, విజిలెన్స్ ఏవో కె శివ నాగ ప్రసాద్, స్థానిక ఏవో షేక్ మహమ్మద్ విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ కానిస్టేబుల్ సురేష్ బాబు పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధి: ప్రజల సంక్షేమమే ముఖ్యం : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

- రూ. 65 లక్షలు తో నిర్మించిన సీసీ రోడ్ల కు ప్రారంభోత్సవం.
- ఇందిరమ్మ ఇండ్ల కు శంకుస్థాపన. మండలంలో విస్తృత పర్యటన.



నమస్తే వార్త పినపాక నియోజకవర్గ ప్రజల కొరకు చేసే అభివృద్ధి సంక్షేమమే తనకు ముఖ్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని దుగినేపల్లి, చేగర్శల, టీ కొత్తగూడెం, అమరారం, కిష్టాపురం, పాండురంగా పురం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. మండలంలోని చేగర్శల, దుగినేపల్లి, కిష్టాపురం, రెడ్డిగూడెం గ్రామాల్లో నూతనంగా రూ. 65 లక్షలు వెచ్చించి నిర్మించిన సిసి రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. టీ కొత్త గూడెం, అమరారం, రెడ్డిగూడెం, కిష్టాపురం, దుగినేపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు శంఖుస్థాపన చేశారు. అక్కడి స్థానికులతో మాట్లాడుతూ సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. అనంతరం దుగినేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాయం మాట్లాడారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణం నాణ్యతగా, త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, రెండో విడతలో అర్హులందరికి ఇల్లు అందిస్తామన్నారు. పినపాక నియోజకవర్గాన్ని రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. పినపాక అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమని, నేను చేసిన అభివృద్ధి గ్రామాల్లో కనబడుతుందని, సోషల్ మీడియాలో కనబడదని, సోషల్ మీడియా లో తరచూ పోస్టులు పెడితే ప్రజలు గెలిపించరని, 35 వేల మెజారిటీ ఇవ్వరని చురకలు అంటించారు. నియోజకవర్గం లో అభివృద్ధి కొందరు నాయకులకు గిట్టడం లేదని, అక్కసు తో ఆరోపణలు చేస్తూ రాజకీయం చేస్తున్న వారిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు నిబద్ధత తో పని చేసి, ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి.తాతారావు, ఎంపీడీఓ సునీల్ కుమార్, ఎంపీవో వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ డి ఈ, ఏ ఈ, ఏ. ఓ వెంకటేశ్వరరావు, విద్యుత్ ఏ ఈ వేణుగోపాల్, హౌసింగ్ ఏ ఈ వినీత, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, జాతీయ మిర్చి బోర్డ్ టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉడుముల లక్ష్మిరెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, గంగిరెడ్డి వెంకటరెడ్డి, దాట్ల రాజేష్, జి.శ్రీనివాస్ రెడ్డి, బోడ ఈశ్వర్, తోలేం అర్జున్, బండారు సాంబశివరావు, సాగర్ రెడ్డి, పాడి హేమంత్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి ని పట్టుకున్న -కంభం ఎక్సైజ్ సీఐ కొండారెడ్డి




నమస్తే వార్త : ప్రకాశం జిల్లా బెస్తవారిపేట మండలం అక్కపల్లి గ్రామంలో అక్రమంగా కలిగి ఉన్న 25 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని చిన్నపురెడ్డి గోవిందా రెడ్డి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది అతనికి గంజాయి అమ్మిన మామిళ్ల శ్రీనివాసులు అనే వ్యక్తి పై కూడా కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా గంజాయి అమ్మిన ,అక్రమంగా కలిగి ఉన్న, రవాణా చేసిన ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు

## పోస్టాఫీసుల్లో డిజిటల్ చెల్లింపులు

నమస్తే వార్త :దేశవ్యాప్తంగా ఉన్న పోస్టాఫీసుల్లోనూ డిజిటల్ చెల్లింపులు జరిపేందుకు వీలుపడనున్నది. ఆగస్టు నుంచి ఈ నూతన సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృతనిశ్చయంతో ఉన్న పోస్టాఫీస్.. ఇందుకోసం ప్రత్యేక ఐటీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. పోస్టాఫీసు ఖాతాలు యుపీఐ వ్యవస్థతో అనుసంధానం చేయకపోవడంతో అవి డిజిటల్ చెల్లింపులను అంగీకరించలేకపోతున్నాయి. నూతన అప్లికేషన్‌తో కొత్త ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకొస్తుండటం ఇక నుంచి క్యూఆర్ కోడ్‌తో చెల్లింపులు జరపడానికి వీలు పడనున్నదని పోస్టాఫీస్ వర్గాలు వెల్లడించాయి.




## గిద్దలూరు లో వ్యక్తి ఆత్మ హత్య



నమస్తే వార్త : ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణం, నల్లబండ బజారు సమీపంలోని కొండపై రాచర్ల మండలం, పుల్లలచెరువు గ్రామానికి చెందిన నల్లబోతుల రంగయ్య(65) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణమని సమాచారం కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## సరికొత్త స్కార్పియో-ఎన్ ప్రారంభ ధర రూ.20.29 లక్షలు



నమస్తే వార్త : దేశీయంగా ఎస్‌యూవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలోపెట్టుకొని మహీంద్రా అండ్ మహీంద్రా సరికొత్త మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్(ఏడీఏఎస్)తో తీర్చిదిద్దిన స్కార్పియో-ఎన్ మాడల్‌ను పరిచయం చేసింది. ప్రారంభ ధర రూ.20.29 లక్షలు.

## పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

- 100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలి
- అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




నమస్తే వార్త: అశ్వాపురం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,సీఐ అశోక్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.




## హిప్పోకాంపస్ స్కూల్, రంగాపూర్ నందు నూతన విద్యార్థి మంత్రిమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం.





నమస్తే వార్త: నిజాయితీ మరియు విద్యార్థి నాయకుల భవిష్యత్తు నిర్మాణంలో ఎంతో ఉజ్వల భవిష్యత్తు నిర్ణయిస్తుంది:.....రిటైర్డ్ ఐఏ ఎస్ అధికారి జగదీశ్వర్ రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని రంగాపూర్, జూన్ 28, 2025 %-% హిప్పోకాంపస్ స్కూల్, రంగాపూర్ లో 2025%-%26 విద్యా సంవత్సరానికి కొత్తగా ఎన్నికైన విద్యార్థి మంత్రి మండలిని అధికారికంగా నియమించేందుకు ఇన్వెస్టిచర్ సెరిమనీ ఘనంగా నిర్వహించరూ. ఈట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ జగదీశ్వర్ ఐఏఎస్ (రిటైర్డ్)హాజరయ్యారు. విద్యార్థి నాయకులకు వారి వారి హోదాలను అనుసరించి బ్యాడ్జీలు ప్రధానం చేశారు. ఆయన తన ప్రేరణాత్మక ప్రసంగంలో క్రమశిక్షణ, నిజాయితీ మరియు విద్యార్థి నాయకుల భవిష్యత్తు నిర్మాణంలో పాత్ర గురించి విశేషంగా వివరించారు. కొత్తగా ఎన్నికైన మంత్రిమండలి సభ్యులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలన్న సందేశాన్ని ఆయన అందించారు. గౌరవ అతిథి హిప్పోకాంపస్ లెర్నింగ్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి లలితా రెడ్డి :మాట్లాడుతూ, విద్యార్థుల్లో భవిష్యత్ పౌరుల రూపకల్పన కోసం స్కూల్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. విద్యార్థి నాయకులను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకునే ప్రక్రియను ప్రశంసిస్తూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. హిప్పోకాంపస్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి జి. జయశ్రీ గారు నూతన మంత్రిమండలి సభ్యుల చేత ప్రమాణం స్వీకారం చేయించారు.నాయకత్వంలో ఆదర్శంగా నిలిచి ఇతర విద్యార్థులకు ప్రేరణగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, మరియు విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ గీతాలాపనతో ఇట్టి కార్యక్రమం ముగిసినది.

## దిగొస్తున్న బంగారం ధర..



నమస్తే వార్త : గతకొద్ది రోజులుగా బంగారం, వెండి ధరలు క్రమేణా దిగొస్తున్నాయి. దేశ, విదేశీ మార్కెట్లలో మదుపరులు ఎదుర్కొన్న ప్రతికూల పరిస్థితులు ఒక్కొక్కటిగా సర్దుకుంటుండటం.. ఈ విలువైన మెటల్స్ మార్కెట్లను తిరోగమనం దిశగా నడిపిస్తున్నది. ఈ క్రమంలోనే శుక్రవారం తులం పసిడి ధర మరో రూ.930 క్షీణించింది. దీంతో న్యూఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల విలువ రూ.97,670కి పరిమితమైంది. ఈ మేరకు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. వరుసగా గత 6 రోజుల్లో ధర రూ.3,040 కోల్పోవడం గమనార్హం. కాగా, ఇరాన్-ఇజ్రాయెల్ దాడులు, ప్రతిదాడులతో దద్దరిల్లిన మిడిల్ ఈస్ట్ దేశాల్లో ఇప్పుడు కొంత ప్రశాంత వాతావరణం నెలకొనడం.. గోల్డ్, సిల్వర్ మార్కెట్ల పరుగులకు బ్రేక్ పడ్డట్టైందని మార్కెట్ వర్గాలు తాజా సరళిని విశ్లేషిస్తున్నాయి. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒప్పందం వార్తలూ మార్కెట్ సమీకరణాల్ని మార్చేశాయి. హైదరాబాద్‌లో.. :హైదరాబాద్‌లోనూ బంగారం ధరలు పడిపోతున్నాయి. తులం 24 క్యారెట్ రేటు రూ.930 తగ్గి శుక్రవారం రూ.98,020గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాముల ధర రూ.850 పడిపోయి రూ.89,850 వద్ద స్థిరపడింది. గత 6 రోజుల్లో 24 క్యారెట్ ధర రూ.2,730, 22 క్యారెట్ రేటు రూ.2,500 తగ్గిందని మార్కెట్ లెక్కలు తేటతెల్లం చేస్తున్నాయి. అయితే భౌగోళిక, రాజకీయ అనిశ్చిత పరిస్థితుల నడుమ ఇన్నాళ్లూ మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత పెట్టుబడి సాధనాలైన గోల్డ్, సిల్వర్ వైపునకు తీసుకెళ్లారని..

## టోల్ ఛార్జీలను తగ్గించుకోండిలా..!




నమస్తే వార్త : హైవే డ్రైవర్లకు కొనసాగుతున్న ఒత్తిడి తగ్గబోతోంది. భారత జాతీయ రహదారుల అథారిటీ తమ 'రాజ్‌మార్గ్‌యాత్ర' యాప్‌లో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఫీచర్ రెండు గమ్యస్థానాల మధ్య అతి తక్కువ టోల్ ఛార్జీలతో కూడిన హైవే మార్గాన్ని గుర్తించడంలో ప్రయాణికులకు సహాయపడుతుంది. ఈ ఫీచర్ భారత జాతీయ రహదారుల అథారిటీను జులై 2025 నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని ఎన్‌హెచ్‌ఏఐ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. 2023లో ప్రారంభమైన రాజ్‌మార్గ్ యాత్ర యాప్, భారతీయ జాతీయ రహదారులపై లభ్యమయ్యే సౌకర్యాల గురించి వినియోగదారులకు సమాచారం అందిస్తుంది. ఇప్పుడు, ఈ యాప్ రెండు ప్రదేశాల మధ్య వివిధ మార్గాల్లో విధించే టోల్ ఛార్జీల వివరాలను కూడా ప్రియాణికులకు తెలియజేయనుంది. అంతేకాదు రెండు ప్రాంతాల మధ్య అత్యల్ప టోల్ ఛార్జీలు ఉన్న రహదారులను కూడా తెలియజేస్తుంది. ఇండియన్ హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ (ఐహెచ్‌ఎంసీఎల్) ఎఫిషియంట్ ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టమ్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ అమృత్ సింగ్ మాట్లాడుతూ ఈ ఫీచర్‌ను ఎలా వినియోగించుకోవాలని వివరించారు. ఉదాహరణకు, ఢిల్లీ నుండి లక్నోకు ప్రయాణించడానికి మూడు వేర్వేరు మార్గాలు ఉంటే.. వాటిలో అతి తక్కువ టోల్ చార్జీలు కలిని మార్గాన్ని ఈ యాప్ ప్రయాణీకులకు చూయిస్తుందని ఆయన తెలిపారు. ప్రయాణీకులు యమునా ఎక్స్‌ప్రెస్‌వే, ఘజియాబాద్-అలీగఢ్-కాన్పూర్ మార్గం లేదా మొరాదాబాద్-బరేలీ-సీతాపూర్ మార్గం ద్వారా ప్రయాణించవచ్చని సింగ్ పేర్కొన్నారు. ఈ యాప్ రెండు నగరాల మధ్య అత్యల్ప టోల్ ఛార్జీలు ఉన్న మార్గాన్ని గుర్తిస్తుందని ఆయన తెలిపారు.

వార్షిక కోసం మీరు ఎలా దరఖాస్తు చేసుకోవచ్చు?..


భారత జాతీయ రహదారుల అథారిటీ ఇటీవల ఫాస్ట్ ట్యాగ్ వార్షిక పాస్‌ను విడుదల చేసింది. దీని ధర రూ. 3,000, ఈ పాస్ ఏ హైవేలోనైనా 200 టోల్-ఫ్రీ ట్రిప్పులను అనుమతిస్తుంది. దీని వ్యాలిడిటీ వన్ ఇయర్ వరకు ఉంటుంది. ఈ కొత్త ఫాస్ట్ ట్యాగ్ రూల్స్ ఆగస్టు 15, 2025 నుండి అమలులోకి రానున్నాయి. అయితే పాస్ గడువు ముగిసేలోపు మీరు 200 టోల్-ఫ్రీ ట్రిప్పులను పూర్తి చేస్తే, మీరు మీళ్లీ ఫాస్ట్ ట్యాగ్‌ను రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. వార్షిక పాస్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి, వినియోగదారులు భారత జాతీయ రహదారుల అథారిటీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా హైవే యాత్ర యాప్‌లో కూడా దరఖాస్తు చేసుకొవచ్చు. మీ వాహనం యొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను యాప్‌లో అప్‌లోడ్ చేసి యాక్టివ్ ఫాస్ట్ ట్యాగ్ వివరాలను వారు ధృవీకరించాలి. ఆ తర్వాత, రూ. 3,000 ఒకేసారి చెల్లింపు చేయాలి.

## ఉజ్బెకిస్థాన్ జార్మెడ్ విశ్వవిద్యాలయంతో అపోలో మెడ్‌స్కిల్స్ జట్టు

ZARMED UNIVERSITY 2022 Uzbekistan | Apollo MedSkills The Academic Partner

నమస్తే వార్త :అపోలో హాస్పిటల్స్ గ్రూప్‌నకు చెందిన అపోలో మెడ్‌స్కిల్స్ లిమిటెడ్.. ఉజ్బెకిస్థా న్‌కు చెందిన జార్మెడ్ విశ్వవిద్యాలయంతో జట్టు కట్టింది. ఒప్పందంలో భాగంగా భారతీయ విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరం నుంచి 'జాప్ ఎంబీబీఎస్ ప్రొగ్రామ్' ద్వారా వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అపోలో మెడ్‌స్కిల్స్ సీఈఓ శ్రీనివాస్ రావు పులిజాల తెలిపారు. విదేశాల్లో వైద్య విద్యను అభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులు భాషాపరంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వీరి కోసం ప్రత్యేకంగా ఆంగ్ల మాధ్యమంలో అనుభవజ్ఞులైన భారతీయ అధ్యాపక బృందంతో విద్యను బోధించనున్నట్లు ఆయన చెప్పారు. ఉజ్బెకిస్థాన్‌లో జార్మెడ్ విశ్వవిద్యాలయానికి చెందిన రెండు క్యాంప్‌సలైన సమర్‌ఖండ్, బుఖారాల్లో ఎంబీబీఎస్ కోర్సు అందుబాటులో ఉంటుందని శ్రీనివాస్ తెలిపారు. అయితే జార్మెడ్ విశ్వవిద్యాలయంలో చేరాలనుకునే విద్యార్థులు నీట్ పరీక్షలో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందన్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్‌ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ఎంబీబీఎస్ కోర్సును అపోలో మెడ్‌స్కిల్స్ డిజైన్ చేసిందని ఆయన వివరించారు. ఐదేళ్ల అకాడమిక్ కరిక్యులమ్‌తో పాటు ఒక సంవత్సరం హాస్పిటల్ అప్రెంటిషిపను అందించనున్నట్లు ఆయన చెప్పారు. విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులు భారత్‌లో ప్రాక్టీస్ చేసేందుకు ఎఫ్‌ఎంజీఈ/నెక్ట్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందన్నారు.

## కోహ్లీ ఒక్క పోస్ట్‌కు 12 కోట్లు.. ఇన్‌స్టాగ్రామ్‌లో స్టార్ క్రికెటర్ హవా




నమస్తే వార్త :టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్‌కోహ్లీకి ఉన్న క్రేజ్ మామూలు కాదు. ఇప్పటికే టీ20లు, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించినా కోహ్లీని ఆరాధించే అభిమానులకు కొదువలేదు. 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కల నెరవేరడంలో కీలకమైన కోహ్లీకి సోషల్‌మీడియాలో కనకవర్షం కురుస్తున్నది. ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లీ ఒక పోస్ట్‌కు ఎవరూ ఊహించిన విధంగా ఏకంగా రూ.12కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నాడు. ఈ విషయాన్ని ఇన్‌ఫ్లూయెన్సర్ మార్కెటింగ్ హబ్ తమ తాజా నివేదికలో పేర్కొంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 274మిలియన్ల ఫాలోవర్లను కల్గి ఉన్న కోహ్లీ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా ఆర్జిస్తున్న ప్లేయర్లలో గ్లోబల్ స్టార్స్ లెబ్రాన్ జేమ్స్, నెయ్‌మర్‌తో కలిసి 14వ స్థానంలో కొనసాగుతున్నాడు. పోర్చుగల్ సాకర్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో ఒక పోస్ట్‌కు రికార్డు స్థాయిలో 27 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని పొందుతున్నాడు. ఇదిలా ఉంటే పూమాతో ఎనిమిదేండ్ల ఒప్పందం ముగియడంతో కోహ్లీ తాజాగా అజిలిటాస్‌తో భాగస్వామ్యం ఏర్పరుచుకున్నాడు. ఈ కంపెనీలో కోహ్లీ 40 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు మనీకంట్రోల్ పేర్కొంది.

## గెలుపు బాటలో లంక!.. బంగ్లా రెండో ఇన్నింగ్స్ 115/6



నమస్తే వార్త :బంగ్లాదేశ్‌తో రెండో టెస్టులో శ్రీలంక భారీ విజయాన్ని చేరువలో ఉంది. 211 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌కు దిగిన బంగ్లా మూడో రోజు ఆట ముగిసేసరికి 6 వికెట్లు కోల్పోయి 115 పరుగులు చేసింది. కెప్టెన్ ధనంజయ డిసిల్వా(2/13), ప్రభాత్ జయసూర్య(2/47) ధాటికి బంగ్లా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. షాద్మాన్ ఇస్లాం(12), అనాముల్‌హక్(19), మోమినుల్ హక్(15), కెప్టెన్ నజ్ముల్(19) స్వల్ప స్కోర్లకే పరిమితమయ్యారు. లిటన్‌దాస్(13) క్రీజులో ఉన్నాడు. చేతిలో 4 వికెట్లు ఉన్న బంగ్లా 96 పరుగుల వెనుకంజలో ఉంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 290/2 తొలి ఇన్నింగ్స్‌కు దిగిన లంక 458 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ పతుమ్ నిస్సనక(158) సెంచరీతో కదంతొక్కగా, చండిమల్(93), కుశాల్ మెండిస్(84) అర్ధసెంచరీలతో రాణించారు. తైజుల్ ఇస్లాం(5/131) ఐదు వికెట్లతో రాణించాడు.


RNI PRINT CODE NO. 2019082996/20 EDITOR : VAMSHARAJ MOHAN, PRINTED, PUBLISHEDAND OWNED BY NVMEDIA GROUP, HYDERABAD | E-MAIL: namasthevartha@gmail.com